# పరుగుపందెం

వీరపల్లి విజయవాణి



సాయంత్రం ఆరు గంటలవుతోంది. వచ్చి పోయే మనుషుల్తోనూ, వాహనాల్తోనూ ఆ బజారు చాలా రద్దీగా వుంది. అంతా గోల గోలగా వుంది. బట్టల కొట్లు మొదలుకొని వెచ్చాల కొట్లు వరకు అన్నీ ఆ వీధిలోనే వుండడం చేత.... ఆ వీధి సాయంత్రం అయ్యేసరికి జనంతో నిండిపోతుంది.

ఏ ఇద్దరు కలిసి మట్లాడుకోవాలన్నా ఆ నడిరోడ్డు మీద ఒక్క క్షణం కూడా వీలు పడదు. జనాభా అభివృద్ధి విషయంలో భారతదేశం ఎంత ప్రగతిని సాధించగలిగిందో... ఆ జన ప్రవాహాన్ని పరిశీలించి చూస్తే ఎవరికైనా యిట్టే తెల్సిపోతుంది.

"ఆ.... ఇంకేమండీ రామనాథంగారూ! యింకేమిటి సంగతులు. చెప్పండి మరి"

"తమరే చెప్పాలి రామారావ్ గారూ! యిప్పుడెక్కడ వస్తేస్తున్నారు?"

"బి. టి. కాలేజ్ మదనపల్లిలో. మీరు నెల్లూరు వి. ఆర్. కాలేజీలోనే కదా?"

"అవునండీ అక్కడే" సిగరెట్ వెలిగించుకుంటూ చెప్పాడు రామనాథం.

"ఎలా వుందక్కడ మీ ఇంగ్లీష్ డిపార్ట్మెంటు?" అడిగాడు రామారావు.

"ఏవుందండీ మామూలే."

"యింతకీ తిరుపతికి ఏం పని మీదొచ్చారు?" రామారావు అడిగాడు.

"డిగ్రీ సెకెండియర్ స్పాట్ వ్యాల్యుయేషనుంటేనూ" చెప్పాడు రామనాథం.

"యింకా ఎన్నాళ్లు పడ్తుంది?"

"మొదలయింది మొన్ననేనండీ! యింకా పదిహేన్రోజులు పట్టొచ్చు"

ఆ తర్వాత వాళ్లు తమకి రావల్సిన డి. ఏ ఎరియర్స్ గురించి, పెరగవలసిన తమ జీతాల గురించి చర్చించుకున్నారు.

"అన్నట్టు స్పాట్ వ్యాల్యుయేషన్ మీకు రాలేదాండీ?" అడిగాడు రామనాథం.

"మాది తెలుగు బోర్డు కదండీ! మీ యింగ్లీష్ అయిపోయాక మా బోర్డు బిగిన్ కావచ్చు. రామనాథంగారూ! యిక నే వెళ్తానండీ బస్‌కి టైమైపోయింది"

"మంచిదండీ"

రామారావు శెలవు తీసుకుని అక్కడ్నుంచి బస్టాండు వైపు వెళ్లిపోయాడు. ఆ రోడ్డు ఫుట్‌పాత్ మీద రామనాథం ఒంటరిగా మిగిలిపోయాడు.

తన రూంలో సోప్ అయిపోయిన విషయం గుర్తుకు రావటంతోటే సోప్ కొనుక్కుందామని అక్కడే తన పక్కనే వున్న ఫ్యాన్సీ షాప్ వేపు తిరిగాడాయన.

ఆ షాప్‌లోకి రామనాథం ఓ అడుగు వెయ్యబోతుంటే.... షాప్‌లో కౌంటర్ దగ్గరున్న ఆ పాతికేళ్ల యువకుడు రామనాథాన్ని చూసి చటుక్కున పైకి లేచాడు.

"నమస్కారం రామనాథం మాస్టారూ" అంటూ ఆ యువకుడు నమస్కారం చేశాడు.

రామనాథం ప్రతి నమస్కారం చేస్తూ ఆ యువకుని వేపు ప్రశ్నార్థకంగా చూశాడు.

"బావున్నారా సార్?"

"ఆ" తలాడించాడు రామనాథం.

"ఒరే పాండూ! ఆ కుర్చీ యిలా పట్రా" అంటూ ఆ యువకుడు వర్కర్‌తో చెప్పాడు.

వెంటనే ఆ వర్కర్ ఓ కుర్చీ పట్టుకొచ్చి కౌంటర్ ముందు తివాచీపై వేశాడు.

"కూర్చోండి సార్"

రామనాథం కూర్చున్నాడు.

"ఏ తీసుకుంటారు సార్! టీయా కాఫీయా?" అడిగాడు ఆ యువకుడు.

"అవ్వే ఏమొద్దు"

"భలేవారు సార్! ఒరేయ్ పాండూ! ఓ స్పెషల్ టీ అర్జంట్‌గా పట్రా" వర్కర్‌తో చెప్పాడా యువకుడు.

పాండు అనే వర్కర్ ఎదురుగా వున్న రాజస్థాన్ టీ స్టాల్ వేపు వేగంగా వెళ్లిపోయాడు.

రామనాథం బుర్రలో కందిరీగల్లా ఆలోచనలు ముసురుకుంటున్నాయి.

ఎంత ప్రయత్నించినా రామనాథానికి ఆ యువకుడెవరో గుర్తుకు రావడంలేదు.

"ఏమిటి సార్ విశేషాలు?"

ఏం చెప్పాలో తెలియక ఆ యువకుని వేపు చూసి మందహాసం చేశాడు రామనాథం.

తనను గుర్తు తెచ్చుకోవడానికాయన అవస్థపడుతున్నట్లు గ్రహించాడా యువకుడు.

"నేను గుర్తున్నానా సార్?"

"అదే.... అదే ఆలోచిస్తున్నాను" యిబ్బందిపడిపోయాడు రామనాథం.

"నేను.... మీ స్టూడెంట్ని సార్"

"అలాగా?"

"అవున్సార్. నా పేరు సుధాకర్‌బాబు"

"ఈజిట్?"

"ఆరేళ్ల క్రితం నేను నెల్లూరు వి. ఆర్ కాలేజీలో బి. కాం. చదివాను సార్."

"ఆ..... గుర్తుకొస్తోంది"

"అప్పట్లో మీరు మా క్లాస్‌కొచ్చేవారు. మిల్టన్ పొయెట్రీ అద్భుతంగా చెప్పేవారు."

బదులుగా నవ్వాడు రామనాథం.

"అయితే.... నువ్ మా ఓల్డ్ స్టూడెంటన్న మాట. సారీ గుర్తు పట్టలేకపోయాము".

"దాన్దేముందిలెండి సార్! చాలా రోజులై పోయింది కదా ఎవరికి మాత్రం గుర్తుంటుంది?"

"అన్నట్టు మిస్టర్ సుధాకర్! యిప్పుడేం చేస్తున్నావు?" అడిగాడు రామనాథం.

"ఇదే సార్ బిజినెస్"

"అంటే బి. కాంతోటే...."

"చదువు మానేశాను సార్ ! కొన్ని తప్పనిసరి పరిస్థితులలో చదువు మానెయ్యాల్సి వచ్చింది. బాగా పై చదువులు చదువుకునే అదృష్టం లేకపోయింది."

"మంచి పని చేశావ్?"

"ఏమిటి సార్?"

"అదే.... చదువు మానేసి యిలా నువ్ బిజినెస్ పెట్టుకోవడం" అన్నాడు రామనాథం.

"యిందులో చాలా రిస్కులున్నాయి"

"పై చదువులు చదివి నిరుద్యోగమనే రిస్క్‌ని ఫేస్ చెయ్యడం కంటే ఇదే నయం"

"అవుననుకోండి"

యింతలో పాండు టీ స్టాల్ నుండి పొగలు గక్కే టీని పట్టుకొచ్చాడు.

"తీసుకోండి సార్ ప్లీజ్" రామనాథం వేపు అభ్యర్థనగా చూశాడు సుధాకర్‌బాబు.

"థాంక్యూ"

రామనాథం టీ తాగేశాడు.

"ఈ వూళ్లో మీ బంధువులెవరైనా వున్నారా సార్?" అడిగాడు సుధాకర్‌బాబు.

"అబ్బే లేదు. నేను ఈ తిరుపతికి స్పాట్ వ్యాల్యుయేషన్ కోసం వచ్చాను"

"అలాగా?"

"అన్నట్లు మిస్టర్ సుధాకర్! మీ కొట్లో ఫారిన్ గూడ్సేమైనా...." అడిగాడు రామనాథం.

"వున్నాయ్ సార్! మీకేం కావాలి?"

"బుల్లి ట్రాన్సిస్టర్ కావాలి. క్రికెట్ కామెంట్రీ లాంటిది వినడానికి"

"అయితే మీకింకా క్రికెట్ పిచ్చి పోలేదన్న మాట. క్లాసులో కూడా మీరు క్రికెట్ గురించి చెప్పేవారు."

నవ్వాడు రామనాథం.

"నాతో రండి సార్! లోపలికెళ్దాం"

"లోపలికెందుకు?"

"స్మగుల్డ్ గూడ్స్‌ని లోపల రహస్యంగా దాచిపెడతాం సార్" చెప్పాడు సుధాకర్.

"సరే పద."


యిద్దరూ షాప్ లోపలికి నడిచారు.

"ఒక్కటే వుంది సార్. యిది క్రికెట్ సీజన్ కదండీ, అన్నీ సేలై పోయాయి. యిది కూడా ఓ ఫ్రెండు కావాలంటేనూ దాచిపెట్టాన్సార్."

సుధాకర్ అందించిన ట్రాన్సిస్టర్‌ని పరిశీలనగా చూశాడు రామనాథం. అది మేడ్ యిన్ తాయ్‌వాన్. అందంగా వుంది. రామనాథానికది అన్ని విధాలా నచ్చింది.

"ఎంత?" రేటు అడిగాడు.

"పరాయి వాళ్లకయితే రెండొందలు సార్ యిప్పుడు మాంచి డిమాండ్ కనుక రెండు వందలా ముప్పయ్ అమ్ముతాం. మీ దగ్గర లాభమేమిటి రెండొందలివ్వండి."



# అడ్డా మేమీగురూ!

"జై పాతాళ భైరవి"లో "అంఫట్" మాంత్రికుణ్ణి -రాజకుమారి దగ్గరకి పంపటానికి పరిచారికలు సిద్ధంచేసేముందు- . ఓసారి క్రూరంగారావు అద్దంలోకి చూసుకున్నాడు. "శృంగారం శాయటానికి" తన కేమిటి అడ్డు? "రే! డింగరీ " అన్నాడు సేవకుణ్ణి ఉద్దేశించి -

"గురో" అన్నాడు శిష్యుడు.

"మన అందానికి శృంగారానికి అడ్డమేమిరా డింగరీ?" అన్నాడు తమ గెడ్డాన్ని నవరించుకుంటూ.

"ఆ గెడ్డామే గురూ" అన్నాడు శిష్యుడు- ఎందుకేనా మంచిదని కొంచెం అసింటా జరిగి -

"మన మంత్ర శక్తులన్నీ అందులోనే వున్నాయి గదరా డింగరీ" అన్నాడు మాంత్రికుడు.

అలాంటి మంత్రశక్తులు ఏమీ మన గెడ్డాల్లో వుండవు గనుక ఆ డింగరీ మాట వినడం మనకి మంచిది. చక్కగా చేసుకున్న గెడ్డాం -శృంగార మార్గాన పాలరాయి పరిచినట్లే చేస్తుంది. పైగా యిప్పుడు "జంట బ్లేడ్లు" వచ్చేశాయి. సింగల్ ఎడ్జ్ ట్విన్ బ్లేడ్ రేజర్‌లు పురుషులకో వరం అంటారు ప్రకటన కర్తలు-

చాలా మందికి గెడ్డాం చేసుకోడం ఒక "యజ్ఞం." కాని దాన్ని సునాయాసంగా చేసుకోవాలి అంటే -కొన్ని చిట్కాలున్నాయి. "ఫాలో దె-మ్-యువర్ గాల్‌ఫ్రెండ్ విల్ ఫాలో యూ"-

నెం.1

మొదట వేణ్ణీళ్లతో గెడ్డాన్ని బాగా తడపండి- చక్కగా కడుక్కోండి.

నెం. 2

పొడిగా తుడిచేసుకోండి. ఏదైనా నూనె (కొబ్బరినూని



బెస్ట్) పల్చగా రాసుకోండి (తలకి కాదు గెడ్డానికి) దీనివల్ల నున్నగా గాజు కాయలాగా గెడ్డాం చేసుకోగల్రు.

నెం. 3

మంచి బ్రష్‌తో (లాంగ్ హ్యాండిల్ మంచిది) మంచి షేవింగ్ క్రీముని 'బురుగు' బాగా వచ్చేలాగా రుద్దండి. అలా కొన్ని క్షణాలు గెడ్డాన్ని వొగ్గేయండి!

స్టెప్ 4:

నున్నితంగా గెడ్డాం పెరిగే మార్గం (ఎదురు గీసుకోరాదు) లో సింగిల్ ఎడ్జ్ రేజర్‌ని నడిపించండి! క్రీము టురగా బ్లేడుకు నిండా పట్టుకుంటే నీళ్లల్లో ముంచి వదిలించేస్తే మళ్లీ అది చక్కగా గీస్తుంది- మరోసారి మళ్లీ క్రీము పట్టించి- గెడ్డాం మరో సారి చేసుకోండి!- ఫైన్-నున్నగా వుంటుందిప్పుడు!

స్టెప్ 5 :

"ఆఫ్టర్ షేవ్ లోషన్" అలవాటుంటే బాగా దట్టించండి! "ఉమ్మ్..హ్హా!" అనుకోండి- కాని అలవాటు లేకపోతే వద్దు- ఏదో ఒక "ఫేస్ క్రీము" రాసుకోండి.

☆☆☆

## పరుగు పందెం

వెంటనే రెండొందలిచ్చి, శెలవు తీసుకొని వెళ్లిపోయాడు రామనాథం.

"గురూ! నాకు తెల్సి నువ్ యింటర్ అరుసార్లు తప్పావు. వి. ఆర్. కాలేజీలో బి. కాం. ఎప్పుడు చదివావోయ్?" నవ్వేస్తూ సుధాకర్ని అడిగాడు అతని పార్టనర్ రవి.

"యిందాకా మన కొట్టు ముందు నిల్చుని ఈ పూర్ ఫెలో.... రామారావు అనే తన ఫ్రెండ్‌తో మట్లాడ్తూవుంటే వాళ్ల సంభాషణంతా విన్నాను. పేరూ, వూరూ, వృత్తి తెల్సిపోయింది. చిన్న ట్రిక్ చేశాను" అన్నాడు సుధాకర్.

"పాపం రెండొందలు"

"పాపమేమిట్రా రవీ! యిది వ్యాపార ప్రపంచం. యిందులో డబ్బు తప్ప పాపపుణ్యాలకి చోటులేదు. నేను తన స్టూడెంట్‌నని చెప్పేసరికి.... ఆయన చీప్‌గా ట్రాన్సిస్టర్ కొట్టేద్దామని ప్లాన్ వేశాడు. బోల్తా పడిపోయాడు."

"నమ్మిన మనిషినే....."

"వంచించాలి. అదేరా వ్యాపార ధర్మం. మోసం చెయ్యడమే వ్యాపార కేంద్ర బిందువు. చీప్‌గా వచ్చేస్తుందని ఆయన చూసుకున్నాడు. ఎనభై రూపాయల లాభం నే చూసుకున్నాను. ఈనాడు జీవితం ఓ పరుగు పందెం. పక్కవాడు బోల్తా పడిపోతే మనకెందుకు? వాడు పడడమే మన క్కావలసింది"

శ్రీమాన్ లాడ్జి రూం నంబర్ 210 లో రామనాథం గోపాలంతో చెప్పి విరగబడి నవ్వాడు.

"ఆ షాప్ వాడు నిన్ను ట్రాప్ చేస్తూ ఉన్నాడని ఎలా గ్రహించావోయ్, అడిగాడు గోపాలం.

"వాడు వి. ఆర్. కాలేజీలో ఆరేళ్ల క్రితం బి. కాం. చదివానన్నాడు. ఆ కాలేజీలో నాకు జాబ్ వచ్చి నాలుగేళ్లే అయింది. నేనెప్పుడూ మిల్టన్ పొయిట్రీ టీచ్ చెయ్యలేదు. క్రికెట్ గురించి నాకు ఓనమాలు రావు. బోల్తా కొట్టించ బోయి.... దొంగనోట్లు పుచ్చుకొని వాడే బోల్తాపడ్డాడు. ఈనాడు జీవితమంటే.... పరుగు పందెం. మన ం గెలవాలంటే....పక్కవాడు బోల్తా పడి తీరాలి " అంటూ విరగబడి నవ్వాడు రామనాథం.

●